పాఠశాల భద్రత పర్యవేక్షించాలి

విశాలాంధ్ర - వల్లూరు : మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల భద్రత పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వై. రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో పాఠశాల భద్రత కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఇఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాల భద్రతను పర్యవేక్షించాలని పాఠశాల ఉపాధ్యాయులకు మండల కమిటీ సూచనలు ఇచ్చి మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలోని పిల్లలకు ఎటువంటి అభద్రత లోపించకుండా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించడం జరిగింది. తహసిల్దార్ శంకర్రావు, ఎంఈఓ లిల్లెమ్మ, ఎంపీడీవో జుబేదా,ఎంఈఓ విజయ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె.శ్రీనివాసులు, పాఠశాల సేఫ్టీ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్ రమేష్ బాబు మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - చెన్నూరు: మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ పొలాల్లో పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి ఎస్సై పరిశీలించడం జరిగింది. అనంతరం ఎస్సై తెలిపిన వివరాల మేరకు మృతుడు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన తుంగా చంద్రశేఖర్ యాదవ్ (54) అని మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతుడు కొన్నేళ్లుగా కుటుంబానికి దూరంగా ఉంటూ ఒంటరి జీవితం గడుపుతూ తాగుడుకు బానిసైనాడని పేర్కొన్నారు. తోట దగ్గర పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు బాడిని తరలించినట్లు పేర్కొన్నారు.

రక్తదానంతోనే ప్రాణదానం

విశాలాంధ్ర-పులివెందుల: రక్తదానంతోనే ప్రాణదానం సాధ్యమని వైసీపీ నేత వైఎస్ మదన్ మోహన్‌రెడ్డి అన్నారు. లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం నందు ఆశ్రమం నిర్వాహకులు మూలి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. శిబిరం లో జె ఎన్ టీ యూ, లయోలా, ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల విద్యార్థుల తో పాటు సిబ్బంది మరియు స్వచ్ఛంద రక్తదాతలు కలిపి 95 మంది రక్తదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తనిల్వలు పుష్కలంగా ఉన్నప్పుడే ప్రమాదాలను నివారించ వచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప,రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభ రిటైర్డ్ డి ఎస్ పి ఖలీల్ సౌదాఘర్, గండి క్షేత్రం అసిస్టెంట్ కమీషనర్ ముకుందా రెడ్డి,, మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కొండారెడ్డి, సాంబ శివారెడ్డి,మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

పత్రా సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా సునీల్ కుమార్

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర పత్రా సంక్షేమ సంఘం నూతన కమిటీకి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేముల పంచాయతీ పరిధిలోని బచ్చయ్యగారిపల్లెకు చెందిన ఎంపీపీ చల్లా గంగాదేవి, వెంకటనారాయణ దంపతుల కుమారుడు చల్లా సునీల్ కుమార్ ఎన్నిక అయినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంత్ రాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ తమ కులం గతంలో ఓసి జాబితాలో ఉండేదని తమ కులస్తులను పాలెగాళ్లు అని కూడా పిలిచేవారన్నారు. మీదిపెంట్ల కోట, కనంపల్లి సమీపంలోని దుర్గం కోటలు వారికి ఆనవాళ్లు నిలిచాయన్నారు. 2004 లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తమ కులస్థులను బిసి- ఏ జాబితాలో చేర్చారన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తమ కులం వారికి న్యాయం చేశారని ఇప్పుడు ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ కులాన్ని గుర్తించి 18 నియోజకవర్గాల్లో ఉన్న తమ కులాన్ని గుర్తించి చట్ట సభల్లో అవకాశం కల్పించాలి కోరారు. పత్రా సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు, సంఘం పెద్దలకి అభినందనలు తెలిపారు.

రెండో విడత కౌన్సెలింగ్‌కు విద్యార్థులు హాజరుకావాలి

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండో విడత అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ శాంతయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ 3వ తేదీన ఉదయం 10గంటలకు కళాశాలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, విద్యార్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సెలింగ్ కు హాజరుకావాలని కోరారు.

శివప్పనగర్‌లో చోరీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని శివప్పనగర్‌లో మంగళవారం చోరీ జరిగింది. ఉదయం ఇంటి యజమాని ధరణి తన కుమార్తెకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు బయలు దేరింది. ఈ విషయం తెలుసుకున్న దొంగలు ఇంటిలోకి చొరబడి 40తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఇంటికి వచ్చిన ధరణి తలుపులు తెరచి ఉండటాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఇంటిలో బీరువా తలుపులు కూడా తెరచి ఉండటంతో ఆమె అవాక్కయ్యారు. ఈ విషయమై ధరణి ఫిర్యాదు చేశారని, తాము చోరీ సంఘటన విసయమై అన్ని కోణాలల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-కడప : సిద్దవటం మండలం చిన్న ఓరంపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2లక్షలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం వైఎస్ఆర్సీపీ సిద్దవటం మండల ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి, తహసీల్దారు లక్ష్మీదేవి, డిప్యూటీ తహసీల్దారు రాజేష్ క్రిష్ణ లు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు లక్ష్మీదేవి మాట్లాడుతూ చిన్న ఓరంపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్ధవటం మండలంలోని టక్కోలు గ్రామానికి చెందిన బస్సు కండక్టర్ గంగనపల్లె బాల వెంటేష్, జ్యోతి గ్రామానికి చెందిన పిన్నపురెడ్డి నిఖితా రెడ్డిలు తీవ్రంగా గాయ పడటంతో వారు తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా రన్నారు. ఈ మేరకు వారికి అత్యవసర చికిత్స కోసం జిల్లా కలెక్టర్ విజయరామరాజు అడ్మినిస్ట్రేటివ్ ఫండ్స్ నుంచి ఒక్కొక్కరికి రూ.2 లక్షలు ఆర్థిక సహాయ మంజూరు కావడంతో వారి కుటుంబ సభ్యులకు అందజేశామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కృష్ణాజలాల క్రెడిట్ ఎవరిది?

నేడు మాజీ సీఎం చంద్రబాబు రాక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంత రైతులకు ప్రాణప్రదమైన కృష్ణా జలాల క్రెడిట్ ఎవరిదన్న అంశం చర్చనీయాంశమైంది. ప్రాజెక్టుల సందర్శన పేరిట బుధవారం మాజీ సీఎం చంద్రబాబు పులివెందుల పర్యటన సందర్భంగా కృష్ణాజలాల అంశం ప్రస్తావనకు వస్తోంది. మూడు దశాబ్దాల కాలం నాటి కృష్ణాజలాల ఆకాంక్ష నెరవేరేందుకు అటు కాంగ్రెస్ ఇటు టీడీపీ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వాలు నెరవేర్చాయి. ఈ క్రెడిట్ తమదంటే తమదే అంటూ కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ వర్గాల నాయకులు చర్చించుకోవడం కనిపిస్తోంది. చిత్రావతికి ఎగువన ఉన్న తుంగభద్ర డ్యామ్ నుంచి 4.4టీఎంసీల కోటా నీరు రావాల్సి ఉంది. ఏదో ఒకసారి 4టీఎంసీల మినహాయిస్తే ఆ తర్వాత పూర్తిస్థాయిలో చిత్రావతికి నీరు విడుదల చేసిన దాఖలాలు లేవని ప్రజల వ్యాఖ్యానిస్తున్నారు. కాలక్రమేణా తుంగభద్ర డ్యామ్‌లో పూడిక చేరిందన్న సాకుతో ఏటా రెండు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదలశాఖ అధికారులు నిర్ణయించారు. ఇదిలావుండగా 1989లో గండికోట ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి ఎన్‌టిఆర్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన జరిగింది. గండికోట నుంచి చిత్రావతి ప్రాజెక్టునకు నీరందించడమే గండికోట ప్రాజెక్టు లక్ష్యం. 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞంలో భాగంగా గండికోట ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ఆయన హయాంలో 2009 నాటికి 80నుంచి90శాతం గండికోట ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. వైఎస్ అకాల మరణం అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ గండికోట ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదనే వాదన వినవస్తోంది. ఆ తర్వాత 2014లో అధికారం చేపట్టిన టీడీపీ ప్రభుత్వం మిగులు పనులను పూర్తి చేసి సుమారు 12టీఎంసీల నీటిని గండికోటకు చేర్చారు. ఆ తర్వాత 2016లో గండికోట ప్రాజెక్టు నుంచి పైడిపాలెం ప్రాజెక్టునకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిని విడుదల చేశారు. అనం తరం 2017లో పైడిపాలెం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా చిత్రావతి ప్రాజెక్టునకు చంద్ర బాబు నీటిని విడుదల చేశారు. టీడీపీ హయాం లో సుమారు 6టీఎంసీల నీటిని చిత్రావతిలో నీటిని నిల్వ చేశారు. దీంతో రైతాంగానికి ఊరట లభిం చింది. 2019లో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చారు. ఈ క్రమంలో చిత్రావతి ప్రాజెక్టులో సుమారు 10టీఎంసీల నీటిని నిల్వ చేశారు. ప్రస్తుతం చిత్రావతిలో 8టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలుస్తోంది. చిత్రావతిలో నీరు పుష్కలంగా ఉండటంతో పులివెందుల ప్రాంతంలో లింగాల కుడికాల్వ ద్వారా నీటిని విడుదల చేశారు. కృష్ణాజలాలు చిత్రావతికి పూర్తిస్థాయిలో నీరు చేరిన తర్వాత పులివెందుల ప్రాంతంలో తాగు,సాగునీటి సమస్య తీరింది. గతంలో వేసవిలో కూడా వంకలు, వాగులు ప్రవహించిన రోజులు ఉన్నాయని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. కృష్ణాజలాల ప్రభావం వల్ల గొట్టపుబోర్లలో కూడా నీటిమట్టం పెరగడంతో ఈ ప్రాంత రైతులు కూడా వివిధ రకాల పంటలను సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. కృష్ణాజలాల కోసం భారత కమ్యూనిస్టుపార్టీ వంటి ఉద్యమపార్టీలు అనేక ఉద్యమాలు చేశాయి. కావున కృష్ణాజలాల క్రెడిట్ కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ మరికొన్ని పార్టీలతో పాటు రైతులకు దక్కుతుందని మేధావులు, విశ్లేషకులు వ్యాఖ్యానించారు.

పులివెందులలో అభివృద్ధి లేదని చెప్పగలరా..

బిటెక్ రవికి వైసీపీ సవాల్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో అభివృద్ధి జరుగలేదని చెప్పగలరా అంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవికి వైసీపీ నాయకులు సవాల్ విసిరారు. పులివెందుల పట్టణంలో మంగళవారం మున్సిపల్, వ్యవసా య మార్కెట్‌ల చైర్మన్లు డాక్టర్ వరప్రసాద్, చిన్నప్పలు, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణ, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలరు నూరుల్లా నూర్‌బాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్‌లు విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు పులివెందుల ప్రాంత ప్రజలను నమ్మించేందుకు మరోసారి పులివెందులకు వస్తున్నారన్నారు. మాయమాటలతో జోకర్‌గా పేరుతెచ్చుకున్న బిటెక్ రవి ప్రజలను మభ్య పెట్టేందుకు తయారన్నారు. పులివెందుల ప్రాంతం లోని ప్రాజెక్ట్ లపైన ప్రజా సంక్షేమం, ప్రజల మౌలిక సదుపాయాలు, రాయలపురము బ్రిడ్జి నుంచి మెడికల్ కాలేజీ వరకు జరిగిన అభివృద్ధిపై చిత్తశుద్ధితో కృషి చేసిన ఘనత ఒక్క వైఎస్సార్ కుటుంబానికి మాత్రమే దక్కుతుందన్నారు. పులివెందుల నియోజకవర్గంలో చంద్రబాబు యాత్ర మొదలయ్యే పైడిపాలెం ప్రాజెక్టు నుంచి, పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ వరకు ఎక్కడ చూసిన ఏ కాలువలో చూసిన నీరు పుష్కలంగా ఉండటం కన్నా జగన్మోహన్ రెడ్డికి ప్రాజెక్టుల పైనున్న చిత్తశుద్ధికి ఇంతకు మించి నిదర్శనం చంద్రబాబుకు మరేంకావాల న్నారు. బీటెక్ రవి లాంటి అబద్ధాల కోరు మాటలు విని పాపం చంద్రబాబు మోసపోయి ఇక్కడేదో ఇరిగేషన్ ప్రాజెక్టులో నీరు లేదు అనే భ్రమ లో ఇక్కడికి షెడ్యూల్ పెట్టుకున్నారని, పాపం ఇక్కడికి వచ్చిన తరువాత తెలుస్తుంది అన్ని కాలువల్లో కోన సీమ తరహాలో నీరు సంవృద్ధిగా నీరుందన్న విషయం తెలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఒక్క పులివెందుల నియోజకవర్గ పరిధిలోనే లక్ష ఓట్ల బంపర్ మెజారిటీ తో గెలిపించడానికి పులివెందుల ప్రజలు కంకణం కట్టుకున్నారని తెలియజేశారు.

కిషోర బాల, బాలికల్లో రక్త హీనతను నివారించాలి

విశాలాంధ్ర- కడప : కొత్త అనీమియా మీటర్లతో కిషర్ బాల, బాలికలకు ఎన్ఎంలు హీమోగ్లోబిన్ ను పరిక్షించి, రక్త హీనతను నివారించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవ రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో బాలింతలు, గర్భవతులు, ఇమ్యునైజేషన్ వంటి వివరాలను నమోదు చేశారా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం ఆయన పిహెచ్సీలో జరుగుతున్న ఆశాడే సమావేశానికి హాజరైయ్యారు. ఆశా వర్కర్లతో, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, సీహెచ్‌ఒలతో ముఖాముఖి నిర్వహించారు. వర్షాలు పడుతుండటంతో తాగునీటిని పరీక్షలు చేసి కలుషితమా లేదా అని కిట్లతో సీహెచీలు పరీక్షించాలని ఆదేశించారు. గర్భవతుల్ని మొదటి 3 నెలల్లోనే గుర్తించి ఆన్లైన్ చేయడం ద్వారా వారిలో హైరిస్క్ లక్షణాలను గుర్తించి సరిచేయ వచ్చునని ఆశా వర్కర్లకు చెప్పారు. ఆగష్టు 7వ తేదీన మిషన్ ఇంద్ర ధనస్సు పాౖరంభమవుతుందని, 10వ తేదీన నులిపురుగుల దినోత్సవానికి సంబంధించి చక్కని ప్రణాళికను తయారు చేసుకొని క్రమపద్ధతిలో చేయాలని వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ను ఆదేశించారు. ఆసుపత్రిలోని ఫార్మసీ విభాగాన్ని పరిశీలించి అన్ని మందులను అందుబాటులో పెట్టుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శివకుమార్, సూపర్వైజర్లు, యానాదయ్య, జ్యోతి, ఆశా వర్కర్లు, ఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్థులకు పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: క్షయ వ్యాధి నిర్మూ లన ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఆసుపత్రి మదనపల్లి నందు క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.. సోమవారం జిల్లా ఆసుపత్రి మదనపల్లి నందు శ్రీ వాసవీ క్లబ్ అసోషియేషన్ , సహాయం తో 14 మంది క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహారం అందచేయడం జరిగింది.. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిదులు గా జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపర్ డినెంట్ డా.పద్మఅంజలి దేవీ, ఆర్.ఎమ్.ఓ డా ప్రసాద్ రాజు , డా.పాల్ రవికుమార్ పాల్గొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.. ఆరు నెలల పాటు క్షయవ్యాధి గ్రస్థులను వాసవీ క్లబ్ మదనపల్లి మెంబెర్స్ దత్తత తీసుకోవడం వారికి పౌష్టికాహారం అందచేయడం ఎంతో మంచి కార్యక్రమం అని, ఇదే స్ఫురితో మరింత మంది దాతలు ముందుకు వచ్చి టిబి పేషంట్ లను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ రోజు మదనపల్లి టిబి విభాగం లో పనిచేస్తున్న ప్రభాకర్ కుమారుడు పునీత్ సాయి జన్మదినాన్ని పురస్కరించుకుని టిబి పేషంట్ లకు బోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి మదనపల్లి టిబి విభాగం సిబ్బంది దయాలన్, ప్రభాకర్, సుశీల, వనజ కుమారి, తరుణ్ , సునీత మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు....

టీడీపీతోనే భవిష్యత్‌కు గ్యారంటి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగు దేశం పార్టీతోనే ఆంధ్ర ప్రదేశ్‌లో భవిశ్యత్తు కు గ్యారంటీ ఉంటుందని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నా రు. పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో మంగళవా రం 6వ రోజు భవిశ్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ అధికారంలోకి వస్తే తెలుగుదేశం పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదలను ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్‌లేని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందని అన్నారు. ఒక్క ఛాన్స్ అని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలందరు గమనించి రానున్న రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ జబీవుల్లా, బీసీ సెల్ కార్యదర్శి తాటిశ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర తెలుగుయువత ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ఆవుల దస్తగిరి, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి రాజేష్‌నాయుడుతో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

శిక్షణలకు వచ్చిన అధికారులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణల కొరకు వివిధ ప్రాంతాల నుండి 7మంది ఎంపీడీఓ శిక్షణల కు బ్రహ్మంగారి మఠం మండలానికి రావడంతో ఎంపీడీఓ వెంగముని రెడ్డి వారిని స్వాగతించి మండల అధ్యక్షులు(ఎంపీపీ) వీరనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారుల ఉత్వర్వుల మేరకు శిక్షణకు వచ్చిన అధికారులుగా శిక్షణ పొంది గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీల వారిగా పర్యటించి ప్రజాసమస్యల పైన దృష్టి పెట్టి శిక్షణ పూర్తి చేసుకోవాలని, వారికి సహాయ సహకారాలు సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారం ఉంటుందని విజయవంతంగా శక్షణలు పూర్తి చేసుకొని వెల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ మల్లికార్జున, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ రాజును పరామర్శించిన టిడిపి నేత చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని తాళ్ల పాక పంచాయతీకి చెందిన, టిడిపి యువ నాయకుడు సూర్యనారాయణ రాజు మన్నూరు వద్ద బైక్ పై ప్రయాణిస్తుండగా ప్రమాద వశాస్తూ గాయపడి, తిరుప తి సురక్ష హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకుని చికిత్స అనంతరం తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని,పార్టీ కార్యక్రమాల లో పాల్గొనాలని జగన్ రాజు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాజు, సీనియర్ నాయకులు బండారు బాలయ్య, సుండుపల్లె మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, పార్లమెంటు ఉపాధ్యక్షురాలు శ్రీవాణి, గిరిజ, శివరాం నాయుడు, చంద్రశేఖర్ రాజు ,వినోద్ రెడ్డి, నాగేంద్ర వెంకటేష్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలు యాప్‌లో ఆశాకార్యకర్తలు అప్లోడ్ చేసుకోవాలి

విశాలాంధ్ర-పీలేరు: ఆరోగ్య సేవలు యాప్ లో ఆశాకార్యకర్తలు అప్లోడ్చేయాలని అన్నమయ్యజిల్లాడి.పి.ఎమ్.ఓ(ఎన్. హెచ్.ఎమ్.)అధికారి డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మండలం లోని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆసాదినోత్సావం సందర్భంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాకార్యకర్తలకు ట్యాబ్ లు సప్లై చేశారని వాటి ద్వారా ఆశాకార్యకర్తలు వారికి కేటాయించిన వెయ్యి జనాభా ను మ్యాప్ చేసి వారికి అందించు సేవలు యాప్ లో యూలోడ్ చేయాలని ఇందుకోసం ఆశాలకు శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు.ఎప్పటికప్పుడు యాప్ ను అప్డేట్ చేసుకుని సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశాకార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని ముఖ్యంగా కరోనా కష్ట కాలంలో వారి సేవలు కొనియాడదగినవి అన్నారు.డాక్టర్ వై. ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్ లో సి.హెచ్.ఓ (ఎమ్.ఎల్.హెచ్.పి)లు అందుబాటులో ఉండి 67 రకాల మందులు,14 రకాల పరీక్షలు ఉచితంగా ప్రజలు కు సేవలు అంధిస్థిన్నారని అన్నారు.ఈకార్యక్రమంలో సి.హెచ్.ఓ భాగ్యలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్గి గిరిధర్ రెడ్డి ,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు కృష్ణమ్మ,రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ టెండర్ నిలుపుదల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు కోసం నగరపాలక సంస్థ అధికారులు రీటెండర్లు పిలిచారు. మంగళవారం కడప కార్పొరేషన్ టెండర్ల ప్రక్రియ నిర్వహించారు. గతంలో టెండర్ పిలిచేందుకు 10 వేలు డిడి తీసుకొని టెండరులో పాల్గొనేవారిని ప్రస్తుతం టెండర్‌కు పది లక్షల రూపాయల డిడితో కోడ్ చేయాలని నిబంధన విధించడంతో పది లక్షలు కట్టి వచ్చిన కాంట్రాక్టర్లలో ఒంగోలుకు చెందిన రాజశేఖర్ రెడ్డి, కాకినాడకు చెందిన ఎస్ఎస్ స్వామి, కడప నగరానికి చెందిన షణ్ముగం, రాజంపేటకు చెందిన సుదర్శన్ రెడ్డి టెండర్ వేసి కాంట్రాక్టర్లుగా వచ్చారు. అయితే కార్పోరేషన్ అధికారులు టెండర్లు వేసేందుకు బాక్స్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో గుత్తేదారులు నిరసన వ్యక్తం చేశారు. తామంతా ఇన్టైంలో వచ్చామని తమ దరఖాస్తులు స్వీకరించాలని ఎటీఓ ఏఈ అంజలి కుమార్‌ను కోరగా ఆయన స్పందించి దరఖాస్తుల స్వీకరించేందుకు అంగీకరించారు. ఈ నేపథ్యంలో టెండర్ రద్దు చేయాలని కోర్టు ఉత్తర్వులు రావడంతో కాంట్రాక్టర్లు అవాక్కయ్యారు. ఎంతో దూరం నుంచి వచ్చిన మాకు ఇలాంటి సంఘటన ఎదురుకావడం బాధించిందని కాంట్రాక్టర్లు వాపోయారు. ఏఈ అంజలి కుమార్ మీడియాతో మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులు ఉన్నందువల్ల ప్రస్తుతానికి టెండర్లు నిలుపుదల చేస్తున్నామని కోర్టు ఉత్తర్వులు మేరకు తదుపరి నడుచుకుంటామని తెలిపారు.

కమిషనర్ బదిలీకి ఎమ్మెల్యే, మేయర్ తహతహ: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ఎమ్మెల్యే, కార్పొరేషన్ మేయర్ అవినీతికి అడ్డుగా ఉన్న కమిషనర్ ను బదిలీ చేయించేందుకు తహతహలాడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గాయత్రి టవర్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని నగరాభివృద్ధికి పనులు చేస్తుంటే ఐఏఎస్ అధికారి అయిన కమిషనర్ను బదిలీ చేయించాల నుకోవడం సరికాదన్నారు. భూ ఆక్రమణలు పెచ్చుమీరి పోయాయని, వైకాపా నాయకులు పోలీస్ స్టేషన్లో పంచాయతీలు పెట్టి దోచుకుంటున్నారని చెప్పారు. అక్రమ లే అవుట్‌లో పోలీసులతో కుమ్మక్కై దోచుకుంటున్నారని, దోచుకుంటున్న వైకాపా నాయకులపై విరుచుకుపడ్డారు. డి.ఎస్.పి కార్యాలయం లోనే భూ సెటిల్మెంట్లు జరుగుతున్నాయన్నారు. వైకాపా నాయకుల ఒత్తిడిలకు పోలీసులు లొంగి, భూ హక్కుదారులతో సెటిల్మెంట్‌ల కు ఒప్పిస్తున్నారని అన్నారు. భూ దందాల వల్ల హత్యలు జరుగు తున్నాయని అన్నారు. సామాన్యుల జాగాలు కబ్జా చేస్తే ఊరుకోమని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ కమిషనర్ ఉంటే మాకు వాటాలు రావన్న ఉద్దేశంతోనే వైకాపా నాయకులు బదిలీ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నగరంలో ఎన్నో లేఅవుట్లు వెలిశాయని, అందులో ఒక్క దానికి మాత్రమే అనుమతి ఉందన్నారు. బుగ్గ వంక సుందరీకరణ బాధ్యత కమిషనర్ కు అప్పగించి ఉంటే న్యాయం జరిగేది అన్నారు. అభివృద్ధి చేయాలని కమిషనర్ ఉన్నారన్నారు. వైకాపా నాయకుల ప్రలోభాలతో జగన్ కమీషనర్ ను బదిలీ చేస్తే అవినీతిని ప్రోత్సహించినట్లే అవుతుందని ఆయన హితవు పలికారు.

దళిత క్రైస్థవుల సమాధులు దొరల గోరీలను పరిరక్షించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ చేతుల మీదుగా దళిత క్రైస్థవుల సమాధులు దొరల గోరీలను పరిరక్షించాలని ఉప ముఖ్యమంత్రి మరియు మైనారిటీ శాఖ మంత్రి యస్ బి అంజాద్ బాషాకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ రోడ్ల వెడల్పులో భాగంగా దొరల గోరీలను తొలగించే ప్రయత్నం విరమించుకోవాలని దొరల గోరిలకు 217 సంవత్సరాల చరిత్ర వుంది. 1800 సంవత్సరము నుండి 2012 వరకు క్రైస్తవుల సమాధులు ఇక్కడే వున్నాయి. బ్రిటిష్ రాజుల సమాధులు చరిత్రకు ఆనవాళ్లుగా వున్నాయి. ఇప్పటికి ఇంగ్లాండ్ తదితర దేశాల నుండి వారు వచ్చి తమ సమాధులకు నివాళులు అర్పించి వెళుతుంటారు. గనుక క్రైస్తవుల పితరుల గుర్తులు తొలగించి మనోభావాలు దెబ్బతీయవద్దని గోరిలు పోకుండా అభివృద్ధి చేయాలనీ దొరల ఘోరిలను చారిత్రక సంపద గా గుర్తించాలని మనవి చేసారు. కార్యక్రమంలో సిహెచ్ సునీల్ కుమార్, శ్యాంసన్, నాగరాజు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా హబ్‌గా ఆంధ్ర ప్రదేశ్

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మెడికల్ మాఫియాకు హబ్బుగా తయారయిందని మెడికల్ మాఫియాను నియంత్రించవలసిన ప్రభుత్వం అధికారులే లంచాలకు అలవాటు పడి మెడికల్ మాఫియాని పెంచి పోషిస్తున్నారని అఖిలభారత యువజన సమాఖ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి ఎల్ వెంకటేష్ విమర్శించారుస్థానిక సిపిఐ కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ మాఫియా ఆగడాల రోజురోజుకీ పెచ్చు మీరిపోతున్నాయని నాసిరకం మందులను ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి పది రూపాయల విలువ చేసే ముందులను వందల రూపాయలకు అమ్మకం చేస్తున్నారని అదేవిధంగా హాస్పిటల్స్ యాజమాన్యాలు డాక్టర్లు క్లినిక్లు, స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ల పేర్లతో ప్రజల రక్తాన్ని జలగల్లా పట్టిపీడిస్తున్నాయని అవసరం లేకపోయినా అనేక రకాల టెస్టుల పేర్లతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వేలాది రూపాయలు దండుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరల పట్టిక పెట్టవలసి ఉండగా నిబంధనను కాలరాశి 200 రూపాయల టెస్టును 2000 రూపాయలకు చేయడంతో పాటు మా దగ్గరే టెస్టులు చేపించుకోవాలి, మా దగ్గరే మందులు కొనాలి అంటూ ఫార్మా కంపెనీల నుండి ఏజెన్సీల నుండి ఎక్కువ కమిషన్ వచ్చేటటువంటి మందులను మాత్రమే విక్రయిస్తూ సుప్రీంకోర్టు మరియు కేంద్ర ఆరోగ్య శాఖ ఇచ్చినటువంటి గైడ్లైన్సులు పక్కనపెట్టి ఎక్కువ డోస్ ఉన్నటువంటి మందులను అమ్మడంతో పాటు ప్రాణభీతితో హాస్పటల్లో వచ్చిన పేద ప్రజల ఆశని అవకాశంగా తీసుకుని రక్తం దగ్గర నుండి అన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నారని అన్నారు. మెడికల్ మాఫియా నియంత్రించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చే విధంగా కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



గోశాలను సందర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న గోశాలకు మంజూరు చేయబడిన 4 ఎకరముల ప్రభుత్వ భూమిని వైఎస్ అవినాష్ రెడ్డి మంగళవారం సందర్శించారు. దాతల సహకారంతో బండ రాళ్ళను పగులకొట్టి, మట్టితో నింపి చదును చేస్తున్న పనినిచూసి అయన సంతృప్తి చెందారు. ఈ స్థలమునకు కాంపౌండ్ వాల్, ముఖ ద్వారము మరియు గోవులకు పెద్ద షెడ్డు నిర్మించుటకు నిధులు కేటాయించాలని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ ఎంపీ కోరగాఎంపీ సానుకూలంగా స్పందించారు. వీరివెంట ఓఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టుల పేరిట బుధవారం పులివెందులకు విచ్చేస్తున్న మాజీ సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి కోరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వం ఎంత వరకు అభివృద్ధి చేసింది టీడీపీ ఏ మేరకు అభివృద్ధి చేసింద అనే అంశంపై చంద్రబాబు విశ్లేషిస్తార న్నారు. జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కొన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులను నిలుపు దల చేసి కాంట్రాక్టర్లు వెనుదిరిగారన్నారు. కృష్ణానదికి తక్కువ సమయంలో ఎక్కువ వరద వచ్చినప్పుడు వెంటనే పైడిపాలెం చిత్రావతి ప్రాజక్టులను నిం గండికోట నుంచి టన్నెల్ ద్వారా కొంత దూరం వచ్చిన తర్వాత ఒక రూటు పైడిపాలెం మరోరూటు చిత్రావతికి రెండు లిఫ్టుల ద్వారా తక్కువ ఖర్చుతో రోజుకు 2500 క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని నింపేం దుకు అధికారులు డిజైన్ చేశారన్నారు. ఇందుకు తాము కూడా స్వాగతిస్తున్నామన్నారు. రూ3500కోట్ల ప్రాజెక్టులో రూ.1600 కోట్లు మైక్రో ఇరిగేషన్‌కు డిజైన్ చేశారు. వేంపల్లె వరకు నీరందిం చేంలా అధికారులు ప్రణాళిక సిద్ధంచేశారన్నారు. ఈ రెండింటికి రూ.3500కోట్లతో టెండరు పిలిచారన్నారు. ఈ పనులను జగన్‌రెడ్డి ప్రభుత్వం మెగా సంస్థకు అప్పగించారన్నారు. నెలరోజు లు పనిచేసిన తర్వాత జగన్ బిల్లులు చెల్లించని కారణంగా మెగా సంస్థ వారు అన్ని సర్దుకుని వెనుదిరిగారన్నారు. ఇప్పుడు ఈ పథకం రద్దయ్యే పరిస్థితిలో ఉందన్నారు. సొంత నియోజకవర్గం పులివెందుల ప్రాంత రైతులకు సాగునీటి ప్రాజెక్టుల పట్ల అలసత్వం వహించి కనీసం ఎకరాకు కూడా నీరందించలేదని ఆరోపించారు. ఈ విషయాలన్నీ చంద్రబాబు ప్రస్తావిస్తారని తెలిపారు. అలాగే పులివెందుల పట్టణంలో నూతనంగా ఆర్టీసీ బస్టాండును నిర్మించడం తాము స్వాగతిస్తున్నామని కానీ కొత్త బస్టాండును నిర్మించకుండా ఆర్టీసీ బస్టాండును కూలగొట్టడం, దీంతో కొన్నాళ్ల పాటు ప్రయాణీకులు అవస్థలు పడటం బాధిస్తుందన్నారు. స్థానిక పూలంగళ్ల వద్ద ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ విషయంలో అక్కడ రెండు లేదా మూడు గంటల పాటు చిరువ్యాపారులకు ఆటంకం కలిగే పరిస్థితి ఉందని, అందుకు వ్యాపారులు కూడా సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, బాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రదర్శన సకల పుణ్యప్రదం

విశాలాంధ్ర - కడప : పుష్పగిరిలో గిరి ప్రదక్షిణ సకల పుణ్యప్రదమని భగవద్గీత ఉపన్యాసకులు రాధా మనోహర్ దాస్ అన్నారు. మంగళవారం పుష్పగిరిలో ప్రతి పౌర్ణమికి జరిగే గిరిజపరక్షణలో భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణ చేశారు. మార్గమధ్యంలో భక్తులను ద్వేషిస్తూ అనుగ్రహ భాషణం చేశారు. సనాతన హిందూ సంప్రదాయాలు ధర్మం గురించి భక్తులకు సావధాన చింతగా వివరించారు. గిరి ప్రదక్షిణలు గ్రామం నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేన సభ్యులు సటి బారవి, బాలకృష్ణ, భాస్కర పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర - కడప : ఆడుదాం ఆంధ్ర 2023- 2024 అనే కార్యక్రమంలో భాగంగా నేడు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వల్లూరు మండల విద్యాశాఖ అధికారిని లిల్లెమ్మ తెలిపారు. మంగళవారం వల్లూరు ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్నం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కే.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ లోగో మస్కట్ అనే అంశం మీద 9,10 ఇంటర్మీడియట్ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామన్నారు.

అభివృద్ధికి ఆటంకులు అధికార పార్టీ నేతలే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని వెనకబడి ఉన్న కడప నగరాన్ని నూతన ఐఏఎస్ ఆఫీసర్ కమిషనర్గా రావడంతో నేడు కడప నగరమంతా ఎంతో సుందరీకరణంగా మారటానికి నగర కమిషనరే కారణం అని అన్నారు. నగరాన్ని అభివృద్ధి చేస్తున్న అధికారుల పై అధికార నేతలు బురద చల్లడం మానుకోవాలని,మదురెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నగరం అభివృద్ధి చెందినది ఒక కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడే అని ఆయన వ్యాఖ్యానించారు. కార్పొరేటర్లు కమీషనర్‌పై ఆరోపణలు వదిలి నగర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన హితవు పలికారు.

ఘనంగా తులసిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం పీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసిరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాయలసీమలోని దాదాపు అన్ని జిల్లాల నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేక్‌కట్‌చేసి తులసిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కడప నుంచి విష్ణుప్రీతమ్‌రెడ్డి, రాయచోటి నుంచి అలాబక్స్ ఎస్ఎండి గౌస్, మహ్మద్‌రఫి, ఖాదర్, చిత్తూరు గోవర్ధన్‌రెడ్డి, పీలేరు మహబూబ్‌బాషా, కదిరి స్వామి, యర్రగుంట్ల సుబ్రమణ్యశర్మ, ప్రొద్దుటూరు నజీర్, గండి మాజీ చైర్మన్ ఎస్‌వి రమణ, గంగాధర్‌రెడ్డి, రామకృష్ణ, సుబ్రమణ్యం, ఉత్తన్న, బద్రి, బాలం సుబ్బరాయుడు, అమర్‌నాథరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురుషోత్తమ ప్రాప్తయోగంపై ప్రవచనం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని గీత మందిరంలో భాగవతులు పురుషోత్తమ ప్రాప్తయోగంపై ప్రవచనం గావించారు. పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం వైయస్సార్ కడప, అనంతపురం ఉభయ జిల్లాల మీడియా కన్వీనర్ యాగంటి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగవతులు, తేరా పుల్లారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిగరెట్ల అమ్మకందారులపై విజిలెన్స్ తనిఖీలు

విశాలాంధ్ర - మైదుకూరు : కడప రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్,అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, షేక్ మాసుం బాష, ఆదేశాల మేరకు మైదుకూరు పట్టణం నందు మంగళవారం మధ్యాహ్నం అక్రమముగా సిగరెట్ల అమ్మకందారులపై అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మైదుకూరు టౌన్, న్యూ వినాయకనగర్ కు చెందిన సి.వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి నుండి వివిధ రకాలైన నకిలీ సిగరెట్లు మొత్తం 831 ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగినది. వాటి విలువ మొత్తం 2,82,540 రూపాయలు పై విధంగా నకిలీ సిగరెట్లు అమ్ముటకు అతని వద్ద ఎలాంటి అనుమతులు లేవు మరియు పై సిగరెట్లపై ఎం ఆర్ పి ముద్రణ గాని, ఆరోగ్య హెచ్చరికలు గాని ఏమీ లేవు. పై విషయం మీద వెంకట సుబ్బయ్య మరియు అతనికి సహకరించిన ప్రొద్దుటూరుకు చెందిన వంకదారి సుబ్బయ్యలపై మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చెయడమైనది. ఈ తనిఖీలలో పాల్గొన్న వారు విజిలెన్స్ అధికారులైన టి.రెడ్డెప్ప, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, జి.శ్రీనివాసులు, అసిస్టెంట్ జియాలజిస్ట్, కె.విజయ్ కిషోర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు సి ఎస్ డి టి బద్వేల్ గంతి. చంద్రశేఖర్ పాల్గొన్నారు

కమీషనర్‌ను బదిలీ చేస్తే ఉద్యమిస్తాం : కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అధికార పార్టీ నాయకుల ఒత్తిడిల వల్ల నగర కమిషనర్‌ను బదిలీ చేస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమం చేపడుతా మని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై.విష్ణుప్రీతమ్ రెడ్డి హెచ్చరించారు. మంగళ వారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గడిచిన 10 సంవత్సరాల నుంచి నగరంలో వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పటికీ నగర అభివృద్ధి మాత్రం శూన్యంగా వుందన్నారు. ఇప్పుడు ఐఏఎస్ ఆఫీసర్ అయినటువంటి నగర కమిషనర్ రావడంతో నగరాన్ని కాస్త అభివృద్ధి చేయడానికి ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారు. అలాంటి నగర కమిషనర్ను అధికార పార్టీ కార్పొరేటర్లు నాయకులు కలిసి మార్చడానికి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం చాలా హేయమైన చర్య అన్నారు. మీరు ఎలాగో మీ డివిజన్లో అభివృద్ధి చేసింది లేదు అభివృద్ధి పనులు చేపట్టింది లేదన్నారు. కమిషనర్ నగరంలో ఎక్కడ సమస్యలు తన దృష్టికి వచ్చిన వాటిపై స్పందించి ప్రజలకు సేవ చేస్తున్నారు. ఇది చూసి ఓర్వలేని అధికార పార్టీ కార్పొరేటర్లు ఆయనను మార్చాలని ప్రభుత్వం పైన తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారన్నారు. ప్రభుత్వం వారి ఒత్తిడిలకు తగ్గి నగర కమిషనర్ను మార్చాలని ప్రయత్నిస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ధర్నాలు పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, డ్రైవర్ సీనియర్ జిల్లా అధ్యక్షుడు పెనుబాల విక్కి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగాధర్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎస్.పి డ్యాం గేట్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి: టీడీపీ

విశాలాంధ్ర-కడప : కడప జిల్లా బి కోడూరు మండల పరిధిలోని సగిలేరు ఎల్ ఎస్పీ డ్యాం గేట్ల మరమ్మతు పనులు నత్త నడకన సాగుతున్న నేపథ్యంలో ఎన్నో దినపత్రికల్లో వార్త కథనాలు రావడంతో అదే విధంగా యువగళం పాదయాత్రలో భాగంగా బద్వేల్ నియోజకవర్గానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చిన సందర్భంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎల్ ఎస్పీ డ్యాం పనులు నత్తనడకన సాగుతూ ఉండడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నారా లోకేష్‌కు తెలియజేశామని బి.కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆ తర్వాత అధికారుల్లో కొద్దిగా చలనం రావడం జరిగిందని పనులు ప్రారంభించారని మరమ్మత్తు పనులు అతి త్వరలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. పూర్తి అయినా వెంటనే చెరువులకు నీరు నింపి రైతులకు నీటి సరఫరా చేయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 2న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనకు రావడం జరుగుతుందని ఈ సందర్భంగా బి .కోడూరు మండలం నుండి ఎల్ ఎస్పీ డ్యాం మరమ్మత్తు పనుల గురించి చంద్రబాబు నాయుడుకు వివరించేందుకు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేరును మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పంపడం జరిగిందన్నారు.

సర్పంచుల సమస్యలపై బీజేపీ ధర్నా

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో సర్పంచుల సమస్యల పైన భారతీయ జనతా పార్టీ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమను విజయ వంతంగా చేయుటకు మైదుకూరు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సమా వేశం నిర్వహించిన అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ 14వ 15వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళించడం పై గ్రామ అభివృద్ధి కుంటు పడినది నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో భారతీయ జనతా పార్టీ సర్పంచుల ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముమ్మిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, మండల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మారణహోమం ఆపాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మణిపూర్‌లో గత మూడు నెలలుగా మారణ హోమం జరుగుతోంది. దాదాపు వందమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరో మూడొం దల మంది తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి చెరిచిన దుర్ఘటన అమానవీయం, అమానుషం. ఇంత అరాచకం జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అయిన సకాలంలో స్పందించి ఉన్మాద చర్యలను అదుపు చేయలేకపోవడం గర్హనీయం. మణిపూర్‌లో రేగుతున్న మంటలకు కారణాలపై భిన్న వాదనలు వినిపిస్తున్నప్పటికీ పరిశీలకులు, ప్రజా ప్రతినిధులు, ప్రగతిశీల మేధావుల, ప్రజాపక్ష వాదుల కథనాల ప్రకారం జరుగుతున్న ఉన్మాద దాడులు వెనుక కార్పొరేట్ మతోన్మాదుల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలే అసలు కారణమని స్పష్టమవుతోంది. మహిళలపై జరిగిన అమానుష దాడుల వ్యవహారం దాదాపు రెండు నెలల తరువాత గానీ బయటి ప్రపంచానికి తెలియనీయక పోవడం, తెలిసిన తరువాత కూడా దోషుల్ని శిక్షించడానికి చొరవ చూపకపోవడం, బాధిత మహిళలకు న్యాయం చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం ముందుకు కదలకపోవడం సభ్య సమాజాన్ని నివ్వెర పరిచింది. ఈ పరిణామాలన్నింటిని జనవిజ్ఞాన వేదిక తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జనవిజ్ఞాన వేదిక మహిళా విభాగం సమతా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమతా విభాగం కామేశ్వరమ్మ, సరస్వతి, సునీత, రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,కడప సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎశివరామ్ కిరణ్ కుమార్, డాక్టర్లు ఓబుళరెడ్డి మరియు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు షామీర్, రామాంజనేయులు, కార్యదర్శి రాయల్ అబ్దుల్ కరీముల్లా, మధుసూదన్, రూతు మేరీ, నరసింహ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రాజు, లోక్ సత్తా శ్రీ కృష్ణ, గాయత్రి కళాశాల విద్యార్థినులు మొదలగు వారు హాజరయ్యారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని బోడివారిపల్లె వైద్యాధికారి డాక్టర్ అరీఫుల్లా ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాని విశేష ఎస్పందన లభించింది. ఈ సందర్భంగాఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, మలేరియా డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. అరీఫుల్లా మాట్లడుతూ దోమకాటుకు గురికాకుండా జాగ్రతచూడాలన్నారు. కొళాయిల లీకేజి లేకుండా చూడాలి లేకపోయినచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి జరుగుతం దన్నారు. ఎయిర్ కూలర్‌లోని నీటిని వారానికి ఒక సారి మార్చాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా చూసుకోవాలి.అని డాక్టర్. అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలి. పనికిరాని, వాడని వాస్తువులని ఇంటిపైన కానీ ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో సి.హెచ్.ఓ రమణమ్మ, హెల్త్ ఎడ్యుకే టర్ మల్లయ్య, యం.ఎల్.హెచ్.పిలు ప్రసన్న,సోమేశ్వరి,శిరీష, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీలో అల్లాబకష్ కుటుంబం చేరిక

విశాలాంధ్ర-కడప : సిద్దవటం మండల కేంద్రమైన సిద్దవటం దిగువపేటకు చెందిన అల్లాబకష్ కుటుంబం మంగళవారం వైఎస్ఆర్సీపీలో చేరడంతో ఆయనకు వైఎస్ఆర్సీపీ సిద్దవటం మండల ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అల్లాబకష్ మాట్లాడుతూ తాను ఏపార్టీలో లేకుండా తటస్థంగా ఉన్నానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవహర్ బాషా ఆధర్యంలో వైఎస్ఆర్ సీపీ సిద్దటవం మండల ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శోభన్ రెడ్డి, పార్టీ నాయకులు రావుల సుబ్బారెడ్డి. వినోదకుమార్. వెంకటయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను నట్టేట ముంచారు



విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల 22గ్రామాలను ముంపు జాబితాలో చేర్చడం జరిగింది. ఆయా గ్రామాల్లో ఇళ్లు, భూములు కోల్పోవడంతో పరిహారం అందచేశారు. ఆయా గ్రామాలకు సంబంధించిన పునరావాసా ప్యాకేజి అందచేయడానికి గతంలో సోషియే ఎకనమిక్ సర్వే చేపట్టారు. ఈ సర్వేలో మొదటి విడతగా 14గ్రామాలు 2, 3 విడతల్లో 8గ్రామాలను ముంపు జాబితాలో చేర్చారు. మొదటి విడతలో 9096 మందికి, 2, 3 విడతల్లో 8561 మందికి పునరావాసా ప్యాకేజి అందచేయాలని నిర్ణయించారు. ఈ గ్రామాల్లో అన్ని అర్హతలు ఉండి అధికారుల అలసత్వం వల్ల సోషియే ఎకనమిక్ సర్వే జాబితాలో పేర్లు నమోదు కాకపోవడంతో అలాంటి నిర్వాసితులు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. వారు ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వసం కోల్పోయి త్యాగం చేస్తే, అందుకు ప్రతిఫలంగా మమ్మల్ని నట్టేట ముంచారని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మాత్రం మారడం లేదని, మాకు పరిహారం పొందడానికి అన్ని అర్హతలు ఉన్నాయి. ఈ విశయంపై అధికారులు గతంలో సర్వేలు చేసి నివేదికలు ఉన్నతాధికారులకు పంపడం జరిగింది. ఆ నివేదికలు ఏళ్ల తరబడి జిల్లా కేంద్రంలోనే బుట్టదాఖలు అయ్యాయని మాకు న్యాయం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఎన్ని సార్లు వేడుకుంటున్న న్యాయం చేయకపోగ ఆ ప్యాకేజీ అందరికి అందచేశామని మాటలు చెప్పడంతో మరింత భయభ్రాంతులకు గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 22గ్రామాల్లో కేవలం ఒక కొండాపురం గ్రామానికి మాత్రమే సప్లమెంటల్ ఎస్సీఎస్ జాబితాలో 547మందిని చేర్చడం జరిగిందని, మిగతా 21గ్రామాల్లో సుమారు 400మంది మాత్రమే ఉంటారని వారిని ఎందుకు ప్రభుత్వం గుర్తించడం లేదో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వమే ఇలా నట్టేట ముంచడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జాబితాలో లేనివారు సమర్పించిన ఆధారాలు పూర్తి స్థాయిలో పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విశయంపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. అదేవిధంగా జాబితాలో పేర్లు ఉండికూడ పరిహారం అందలేదని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో ఇంటిలో పూడ్చిపెట్టిన సతీష్‌కుమార్ హత్యకేసులో నిందితుడు కిషోర్‌ను అరెస్ట్ చేసినట్లు ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్ పేర్కొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్ మాట్లాడుతూ మద్యం తాగేందుకు సతీష్ డబ్బులు అడుగుతున్నాడన్న విశయంలో ఘర్షణ పడి జూన్ 24వ తేదిన కిషోర్ సతీష్ కుమార్‌పై కత్తితో దాడి చేసి హత్య చేశాడన్నా రు. హత్య చేసిన సతీష్‌కుమార్‌ను ఇంటిలోనే పూడ్చిపెట్టాడని తెలిపారు. సతీష్‌ను హత్యచేసిన కిషోర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు రాజారెడ్డి, ఇబ్రహీం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఆంధ్ర ప్రదేష్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను పరిష్కరించారు. కొన్నేళ్లుగా కమ్మవారిపల్లె గ్రామంలో దళితుల కుటుంబానికి చెందిన చేజర్ల నరసింహులు అదే గ్రామానికి చెందిన సుబ్బరాయుడు కొన్నేళ్లుగా ఇద్దరి మధ్య భూ సమస్య తలెత్తడంతో పెద్ద మనుషులు పరిష్కారం కూడ కాకపోవడంతో కేసుల వరకు వెల్లడంతో సమస్యలు పరిష్కరించే విధంగా ఆంధ్రప్రదేష్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నాగిపోగు రవిబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దలపల్లి ప్రభాకర్, యూత్ ప్రెసిడెంట్ కళ్యాణ్‌తో కలిసి ఇరు వర్గాలను కూర్చోబెట్టి భూసమస్యలను పరిష్కరించారు. ఈ భూసమస్యల కొరకు స్థానిక పోలీస్‌స్టేషన నందు బద్వేల్ ఆర్డీఓ కార్యాలయంలో ఇరువర్గాలు కార్యాలయంలో తిరుగుతున్న సమస్యలను పరిష్కరించకపోవడంతో మంగళవారం భూసమస్యను పరిష్కరించారు. రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, భూమికొలతను చేపట్టి ఇరు వర్గాలకు న్యాయం చేసి కుటుంబాలను సంతోషపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ జాన్సన్, మండల సర్వేయర్ వెంకటలక్ష్మి, మఠం కానిస్టేబుల్ ఓబులయ్య, హెూంగార్డు గాబ్రియల్, సచివాలయం సర్వేయర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని ఓ ప్రయివేట్ పాఠశాల బస్సు వెనుక అద్దం లేకుండా విద్యార్థులను పాఠశాలకు తరలిస్తున్నా రవాణా శాఖ అధికారులు, పోలీసులు చర్యలు తీసు కోకపోవడం దారుణమని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మైదుకూరు లోని ఓ ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా వెనుకవైపున అద్దం లేని ప్రయివేట్ పాఠశాల బస్సులో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిం చాల్సి రావడం భాధకరమన్నారు. విద్యార్థుల నుండి వెల రూపా యలు పాఠశాల బస్సుల పేరుతో వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించ కుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు తెలిపారు. విద్యార్థులకు ప్రమాదాలు జరిగినపుడు మాత్రమే స్పందించే రవాణా శాఖ అధికారులు, పోలీసులు నిబంధనలు పాటించకుండా నడుస్తున్న పాఠశాలల బస్సు లపై ఎలాంటి తనిఖీలు నిర్వహించకుండా చోద్యం చూస్తున్నారన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యా ప్రమాణాలు పాటించని స్కూల్ యజమాన్యాలపై జిల్లా ఆధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

నిజాయితీకి నిర్బంధం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టులతో కుమ్మక్కై ఎన్నో ఎన్నెన్నో అవకతవకలకు అలవాటు పడ్డ ఈ కార్పొరేషన్ వ్యవస్థను బాగు చేయడానికి ఒక ఐఏఎస్ ఆఫీసర్ యువకుడు కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వచ్చి కడప కార్పొరేషన్ పరిధిలో కొంతవరకైనా నిజాయితీగా అభివృద్ధి చేస్తుంటే అది ఈ కార్పొరేటర్స్ ఓర్వలేక వీరి కమిషన్లకు భూ కబ్జాలకు మట్టి మాఫియా గండి పడుతుందని వీరి అక్రమాలు జరగకుండా అడ్డుపడుతున్నాడని ఈ వైసిపి కార్పొరేటర్స్ అంతా కలిసి రహస్య భేటీలు నిర్వహించుకుని నిజాయితీ గల మున్సిపల్ కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయించే కుట్ర జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ నిజాయితీగా కడప కార్పొరేషన్ ఆదాయాన్ని మరియు అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్లో మొదటి స్థానం కోసం ఆయన తపన పడుతుంటే ఈ కార్పొరేటర్స్ మాత్రం వారి జేబులు నింపుకునే ఆదాయం ఆగిపోతుందని ఆయనను వ్యతిరేకించి ట్రాన్స్‌ఫర్ చేయించాలని కుట్ర చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని మేము టిడిపి తరఫున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జలు బండి జయశేఖర్, 47 డివిజన్ కొండ్రెడ్డి జనార్ధన్ రెడ్డి, పుట్టుపోయిన శ్రీనివాసులు, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, కోయిలకుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల చిన్నక్కకు నివాళులు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన పాత్రికేయులు ఎద్దుల ప్రద్యుమ్నరెడ్డి తల్లి చిన్నక్క (90) అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బోవిళ్ల అమరనాథ్‌రెడ్డి, కొండూరు సర్పంచ్ సుధారాణి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జర్నలిస్టుల తరఫున పాత్రికేయులు ప్రద్యుమ్నరెడ్డిని విలేకరుల సంఘం అధ్యక్షుడు మునెయ్య, లక్ష్మీనారాయణ, కొండారెడ్డి, నాగిరెడ్డి, శ్రీనులు వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో అల్లం వెంకటసుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, చెంచురెడ్డి, పి.రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు..

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



రెవెన్యూ రికార్డులను పక్కాగా అమలు చేయాలి: ఆర్డిఓ

విశాలాంధ్ర-నిమ్మనపల్లి : మండలంలో రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని మదనపల్లి ఆర్డీవో ఎం.ఎస్ మురళి అన్నారు. మంగళవారం నిమ్మనపల్లిలో ఆయన పర్యటించారు. నిమ్మనపల్లెకు చెందిన ఎం.డి.అంజాద్, ఎం.డి.అల్లాబక్షు, ఎం.డి.అజ్గర్ ఆలీ లకు సంబంధించిన సర్వేనెంబర్ 1075, 1077, 1078, 1088 లోని 1.80 ఎకరాల ఉమ్మడి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొనుటకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ మేరకు మంగళవారం మదనపల్లి ఆర్డిఓ మురళి డిప్యూటీ తహసిల్దార్ తపస్విని తో కలసి భూమిని పరిశీలించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ ను వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా గంగాపురంపల్లి వద్ద మంగళం.మునెమ్మ, మంగళం.పార్వతమ్మ లకు చెందిన సర్వేనెంబర్ 671/బి లోని 5.15 ఎకరాల ప్రైవేటు భూమి ప్రభుత్వ భూమిగా నిషేధిత జాబితాలో ఉన్నందున ఆ భూమిని సందర్శించి ప్రైవేటు భూమిగా పరిగణించినట్లు తెలిపారు. భూ బదలాయింపు లు చట్టప్రకారం జరగాలని అన్నారు. రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించి, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రాంప్రసాద్, వీఆర్వోలు రజనీకాంత్, శ్రీనివాసులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రామసముద్రం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 4 మదనపల్లె పర్యటనను విజయవంతం చేయాలని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు ను తిరిగి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. సంక్షేమము అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే వైసిపి ప్రభుత్వం వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని మండిపడ్డారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పర్యటనలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో టేకుపల్లి రమణ నాగరాజారామ్మూర్తి తదితరు పాల్గొన్నారు.

ఏపీ గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లకు సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర వ్యాపితంగా గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లకు సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిబిఎస్ఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు . వాలంటీర్ల నుండి బండ చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం గౌరవం వేతనం పేరుతో ఐదువేల రూపాయలు ఇస్తు అన్ని రకాల పనులు చేయించుకుంటున్నారని తెలిపారు.వాలంటీర్లకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని, లీవులు ఇవ్వాలని కోరారు.ఉద్యోగ భద్రత కల్పిస్తూ, జాబ్ చాట్,ఇతర ఉద్యోగులతో పాటు పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆగష్టు 4న మదనపల్లెలో నారా చంద్రబాబునాయుడు పర్యటన

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: నీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆగష్టు 4 వ తేదిన మదనపల్లె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత షాజహాన్ బాషా వెల్లడించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆగష్టు 3 వ తేదీన నారా చంద్రబాబునాయుడు పర్యటన ముగించుకుని కొక్కంటి క్రాస్ నందు రాత్రి బస చేసి 4 వ తేది ఉదయం బయలుదేరి మదనపల్లెకు ఉదయం 10 గంటలకు చేసుకుంటారని తెలిపారు. స్థానికంగా ప్రజలతో సమావేశం అనంతరం మదనపల్లె దాహార్తిని తీర్చడానికి నిర్మాణం చేపట్టిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు పరిశీలన చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త ఆగష్టు 4 వ తేది ఉదయం 10 గంటలకు మదనపల్లె చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో .. నాదేళ్ల శివ. నవీన్ చౌదరి, బాలు స్వామి శంకర్ నాయుడు, షంషీర్ , నాగూర్ వలి(షో అఫ్ శ్రీను), రఘుపతి నాయుడు, సుమంత్, గిరీష్, మల్లికార్జున నాయుడు, సంఘం హరి, వరుణ్ , వినోద్ , వేమయ్య. ,పూలకుంట్ల హరిబాబు. రాజేష్, ప్రసాద్ ఇంతియాజ్, మల్లీ, శేఖర్, రసూల్ ,లాల్ బాషా, మోహన, నారాయణస్వామి ,ప్రసాద్, శివ నాయక్, హనుమంతు షంషీర్, నాదెళ్ల శివ, గిరీష్, రమణ, రఘుపతి, పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన దిన్నెపాడు రవిరాజు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లిలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు వడ్డేపల్లి గ్రామస్తులు కలిపి కోదండరామస్వామి ఆలయన్ని నిర్మించాలని సంకల్పించారు. వారి సంకల్పానికి తోడుగా దిన్నెపాడు మాజీ సర్పంచ్ జిల్లా వ్యవసాయ శాఖ సహాయ మండల సభ్యులు రవిరాజు 30 వేల రూపాయలతో ద్వారబంధం విరాళంగా ఇచ్చి భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆయనను అభినందించి కృతజ్ఞతలు తెలిపి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవాలయాలు భక్తి భావానికి మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక జీవనానికి మతసామరస్యాలకు ప్రతీక అని దిన్నెపాడు రవిరాజు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకారం అవసరమని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో భవన నిర్మాణ కార్మికుడు మృతి: ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో గల కరూర్ వైశ్య బ్యాంకు పైన నాలుగవ అంతస్తు స్లాబ్ నిర్మాణంలో భాగంగా పనులు చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌తో కూలి పనికి వెళ్లిన మాదిగ సుంకన్న (56) మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలు, మరో ఇరువురికి స్వల్ప గాయాలైన ఘటన పట్టణంలో మంగళవారం కలకలం రేపింది. ఆర్ఎస్ రోడ్డు ప్రధాన రహదారిలో ఆ భవనం ఉండటం వలన పగలు రద్దీగా ఉండి నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందన్న ఉద్దేశంతో సోమవారం రాత్రి నాలుగవ అంతస్తులు స్లాబ్ పనులు చేస్తుండగా పక్కనే ఉన్న లిఫ్ట్ వైర్లు కాంక్రీట్ కడ్డీలపై పడడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి వాటిని ముట్టుకున్న మాదిగ సుంకన్న అక్కడికక్కడే మృతి చెందగా భవన నిర్మాణ కార్మికుడు బాబు నాయక్ తీవ్రంగా గాయపడ్డారు. కుమార్ నాయక్, రమేష్ నాయక్ లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతుడు సుంకన్న సొంత ఊరు కర్నూలు జిల్లా, ఆలూరు తాలూకా, పుటకల మర్రి గ్రామమని జీవనోపాధి కోసం గత 30 సంవత్సరాల క్రితం రాజంపేటకు వలస వచ్చి సాయి నగర్ లో నివాసం ఉంటున్నట్లు సమాచారం. భవన నిర్మాణ కూలీగా పలువురికి ఆయన సుపరిచితులు. అతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సుంకన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన బాబు నాయక్ ను ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించారు. స్వల్ప గాయాలైన బాబు నాయక్, రమావత్ కుమార్ నాయక్ లకు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు మాదిగ సుంకన్న భవన నిర్మాణ రంగంలో గత 30 ఏళ్లుగా రాజంపేటలోని భవన నిర్మాణ కార్మికులకు సుపరిచితుడు కావడంతో కార్మికులు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బోరుమని విలపించారు.

లారీ ఢీకొని పదో తరగతి విద్యార్థి మృతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని కామిశెట్టి నగర్‌లో ఉన్న సాయిబాలాజీ స్కూలలో 10 వ తరగతి చదువుతున్న చల్లా ఉదయ్ కిరణ్ ను లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.ఎస్. కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన చల్లా తిరుమలయ్య, రాజేశ్వరి పెద్ద కుమారుడు చల్లా ఉదయ్ కిరణ్ మంగళవారం సాయంత్రం రాజంపేట రోడ్డులోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ కు వెళ్లే బైపాస్ రోడ్డు వద్ద సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు దాటుతున్న సమయంలో ఎంహెచ్ 46 ఏఆర్ 2548 నెంబర్ గల లాజిస్టిక్ భారీ వాహనం అతివేగంగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. పెద్ద కుమారుడు మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. జానకిపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సంఘటన తెలుసుకున్న పోలీసులు వచ్చి మతృదేహాన్ని అన్ని కోణాలలో పరిశీలించి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో ట్రాఫిక్ స్తంభించిపోయి ప్రయాణికులు అటు వాహనదారులు ఇటు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణకై

ఆగస్టు 9న చలో విజయవాడ జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: 2009లో ఉమ్మడి రాష్ట్రంలో అనేక పోరాటాల ద్వారా అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నేడు ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిలుపుదల చేసి నిర్మాణ కార్మికుల కడుపు కొడుతున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆరోపించారు.మంగళవారం కొత్తకోట పట్టణంలోని జామియా ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిన ఫలితంగా 1996లో భారతదేశ వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని మనం ఉమ్మడి రాష్ట్రంలో 2009లో ఏర్పాటు చేశారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఇంటి యజమానుల నుండి సెస్ రూపంలో వసూలు చేసిన నిధులు నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఇతర సంక్షేమ కార్యక్రమాల కోసం వాడుకోవడం అన్యాయం అన్నారు నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు పనిచేసే ప్రాంతంలో పడిపోయి అనేకమంది చనిపోవడం జరుగుతోందని అలాంటి నిర్మాణ కార్మికులను ఆదుకోవడానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇతర ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,ఉద్యగ భద్రత కల్పించాలని కేంద్ర కార్మిక సంఘాలు ఆగస్టు 9వ తేదీన విజయవాడ లో తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.సీపీఐ తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికులను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు.పోరాటాలు ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న కార్మిక వర్గానికి సీపీఐ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సలీం భాష, వేణు గోపాల్ రెడ్డి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు భషీర్, తంబయ్యశెట్టి, అష్రఫ్ ఆలీ, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలు, గఫూర్, మస్తాన్ ఖాన్ శ్రీనివాసులు,భావాజాన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి శాపంగా మారిన వర్గపోరు

బస్టాండ్ నిర్మాణానికి నిధులు మంజూరు- ప్రశ్నార్థకంగా నిర్మాణం

విశాలాంధ్ర -సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వీరి వర్గ పోరు పంతం ఎవరికోసం సుండుపల్లి మండలం అభివృద్ధికి శాపంగా మారిందని ఆ ఎమ్మెల్యే పంతం వల్ల సుండుపల్లి మండలం అభివృద్ధికి ఆకటం ఆటంకం అవుతుందని ప్రజలు గుస గుసలాడుకుంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సుండుపల్లి మండలానికి ఏ ఒక్క అభివృద్ధి పనికి శిలాఫలకం పడలేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తన నిధుల నుండి సుండుపల్లి మండలంలో బస్టాండు నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆనందరెడ్డి పలుమార్లు బస్టాండ్ నిర్మాణానికి అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించడంతో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అలాగే బస్టాండ్ నిర్మాణం కోసం సుండుపల్లి మండలానికి చెందిన ఓ నేత సుమారు 70 లక్షల రూపాయలు విలువచేసే స్థలాన్ని కొని ఉచితంగా బస్టాండు నిర్మాణానికి కేటాయించారు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని వర్గ పోరు బస్టాండు నిర్మాణాన్ని అడ్డుకుంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏకంగా ప్రభుత్వం అనుమతులు ఇస్తే ఎంపీ 20 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తే బస్టాండ్ నిర్మాణం కనీసం శంకుస్థాపన కూడా కాకుండా పోవడం వెనుక పలు రకాల విమర్శలు జోరుగా వస్తున్నాయి. ఎంపీ నిధులు మంజూరు చేసిన అభివృద్ధి పనిని అడ్డుకోవడం చూస్తుంటే నియోజకవర్గంలో ముఖ్యంగా సుండుపల్లి మండలంలో ఎంపీ చెబితే జరగదా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధికి కేరాఫ్‌గా అభివర్ణించే బస్టాండు నిర్మాణానికి అడ్డుకోవడం వెనుక వైకాపాలోని వర్గపోరు ప్రధాన కారణమని ఏకంగా వైసిపి నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. ఇకనైనా ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించి బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తారని మండల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎంపీ మీరు ఎక్కడైనా బస్టాండ్ నిర్మాణం చేయండి మాకు సమ్మతమే కానీ మీ పార్టీలోని వర్గపోరుతో సుండుపల్లి అభివృద్ధిని అడ్డుకోకుండా చూడండి మహాప్రభు అని వేలాది మంది మండల ప్రజలు కోరుతున్నారు.

మదనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆసుల రంగనాయకులు డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లిరూరల్: మదనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి మదనపల్లి మున్సిపల్ కమిషనర్ చొరవ చూపాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రంగనాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రెడ్డి భవన్ లో మదనపల్లి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాఠశాల కంటింజెంట్ స్వీపర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి మున్సిపల్ స్కూల్స్ లో పనిచేస్తున్న కంటింజెంట్ స్వీపర్లను ఫుల్ టైమర్లుగా గుర్తించి 8000 రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వీపర్లకి సెలవులు వర్తించాలని, కరోనా సమయంలో పారిశుద్ధ్య మెరుగు కోసం 75 మంది కార్మికులు తీసుకోవడం జరిగింది ఆ కార్మికులకి 45 రోజుల వేతనం పెండింగ్ వేతనం ఉన్నది వెంటనే ఆ కార్మికులకు ఇవ్వాలని చెప్పని డిమాండ్ చేయడం జరిగింది.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మదనపల్లిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమానికి కూడా పిలుపునిస్తామని చెప్పడం జరిగింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి మున్సిపల్ కార్మికులు దేవుళ్ళు అని చెప్పిన కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి మాట నేటికీ అమలు కాలేదన్నారు. ఈ నెల 9వ తారీఖున క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజినీరింగ్ కంటింజెంట్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని చలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు,వాసు, గోపాల్ మస్తాన్ భాగ్య,ఉమారాణి,స్కూల్ స్వీపర్లు రవి, మాధవి,తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో చనిపోయిన సుంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో భవణ నిర్మాణ పనులు చేస్తూ విద్యుత్ షోకుతో చనిపోయిన నిర్మాణ కూలీ సుంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించా లని నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంటి యజమానిపై పోలీసులు కేసు నమోదు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు, రాజంపేట ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సికిందర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణాలు చేసేటప్పుడు ఇంటి యజమానులు కూలీలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు ప్రభుత్వం భవణ నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిలిపివేయడం కారణంగా నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవడానికి సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ షాక్ తో చనిపోయిన కూలీ కుంటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిహెచ్‌ఓలకు గ్రేడ్ పదోన్నతులు కల్పించాలి

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సిహెచ్‌ఓ లకు గ్రేడ్ 1, గ్రేడ్ 2 పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర సిహెచ్‌ఓస్ అసోసియేషన్ అడ్వైజర్ పిల్లి పిచ్చయ్య కోరారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రెడ్డి ని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరోనా దృష్ట్యా సమయంలో సిహెచ్‌ఓస్ గ్రేడ్ పదోన్న తలను పక్కన పెట్టడం జరిగింది అన్నారు. వాటిని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన వెల్ఫేర్ డైరెక్టర్ రామిరెడ్డి పది రోజుల్లో నాలుగు జోన్స్ రీజనల్ డైరెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆయనకు పిల్లి పిచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి కేఎన్ రాజు మాదిగ

విశాలాంధ్ర-పీలేరు: ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకై ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా ఎం.ఆర్.పి.ఎస్, ఎంఎస్‌పి ఇన్చార్జి కేఎన్ రాజు మాదిగ పిలుపు నిచ్చారు విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి పీలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా కె.వి పల్లి మండలం తూపల్లి గ్రామం కొత్తపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతపూడి బాలాజీఅధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథి కే ఎన్ రాజు మాదిగ, కెవి పల్లి మండల ఇంచార్జ్ గండికోట వెంకటేష్ మాదిగ హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకు చివర దశలో అంతిమ యుద్ధానికి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్ నడిబొడ్డున తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకులు కార్యకర్తలు లక్షలాదిమంది తరలి వచ్చేందుకు కార్యచరణ ఏర్పాటు చేశారని అందులో భాగంగానే నేడు మీ గ్రామంలో పర్యటిస్తున్నామని ఇక్కడ నుంచి అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కె.వి పల్లి మండల ఎం ఎస్ పి కన్వీనర్ దొడ్డి వెంకటాచలపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఆనంద మాదిగ, ముష్టూరి విశ్వనాథ నియోజకవర్గ యువసేన నాయకులు ఎంఈఎఫ్ మండల నాయకులు ఎం అంజనేయులు మాదిగ ,ఎం ఎస్ పి నాయకులు గురవయ్య మాదిగ, వంగిమల్ల శ్రీనివాసులు, శ్రీరాములు, భాస్కర్ మాదిగ, వీరాంజనేయులు,హేమంత్ కుమార్, రాము, గండికోట రెడ్డి కుమార్,తూపల్లి గ్రామ ప్రజలు అంజనేయులు మాదిగ, నాగార్జున మాదిగ, ఆంజనేయులు మాదిగ , నాగేంద్ర మాదిగ , బోగేష్ మాదిగ , చిరంజీవి మాదిగ, నాగమణి మాదిగ , దశరధి మాదిగ, గణేష్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, బాలాజీ మాదిగ, గురునాథ్ మాదిగ ,బాలు మాదిగ, ఈ రాజమ్మ మాదిగ గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

5న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నందలూరు :: ఆగస్టు 5 వ తేదీన నందలూరు మండల సర్వ సభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపిడివో సౌభాగ్యమ్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మండలంలోని పలు శాఖల సమస్యలపై సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని, సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

మిట్స్‌లో జపాన్ ప్రొఫెసర్లచే విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు జపాన్ ప్రతినిధుల బృందం మూడు రోజుల పాటు కళశాల ను సందర్శించారు. ఇందులో భాగంగా రెండవ రోజున విద్యార్థులను మరియు అధ్యాపకులతో ఇంటరాక్షన్ సెషన్ ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్ యుకారి షిరోటా గకుషుయిన్ విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ టెట్సుజీ కుబోయామా, గకుషుయిన్ విశ్వవిద్యాలయం మరియు ప్రొఫెసర్ టకాకో హషిమోటో, చిబా యూనివర్సిటీ ఆఫ్ కామర్స్‌లు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు మరియు ప్రోత్సాహకాల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, డీన్ ఇంటర్నేషనల్ సెల్ డాక్టర్ శ్రీమంత బసు, కలశాల ప్రొఫెసర్ డాక్టర్ బసాబి చక్రబర్తి, కో ఆర్డినేటర్ యూ. విజయ లక్ష్మి, బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

విశాలాంధ్ర- నందలూరు :: నందలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కానకుర్తి నారాయణ రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల వితరణతో నాగిరెడ్డిపల్లి(అరవపల్లి) ఆర్అండ్‌బి సర్కిల్ నందు మంగళవారం పేదలకు అన్నదానం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా పలుమార్లు పేదలకు అన్నదానం చేస్తున్న విషయాన్ని గమనించి తన భర్త వర్ధంతి రోజున పేదలకు అన్నదానం చేయాలని నిర్ణయించుకోవడంతో కార్యక్రమం చేయ డం జరిగిందని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో విరివిగా పేదలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కుద్రా మణి యాదవ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్యామన బోయిన గురు ప్రసాద్, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, కానకుర్తి వెంకటయ్య, జంగం శెట్టి హరి ప్రసాద్,పుత్తా వెంకటేష్, సుబ్బయ్య, ఆనాల మధు, మేస్త్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

5 టన్నులు ఫాస్పేట్ మంజూరు

విశాలాంధ్ర-రామాపురం : రామాపురం మండలానికి 5 టన్నుల 14- 35- 14. నెంబర్ గల పాస్పెట్ మంజూరు అయినట్లు నాగమణి తెలిపారు. 14- 35- 14 నెంబర్ గల పాస్పెట్ అవసరమైన రైతులు వీటిని కొనుగోలు చేసుకోవాల్సిందిగా ఆమె చెప్పారు. 50 కేజీలు బస్తా రూ.1496-00 రూపాయలు విలువ అవుతుందని ఆమె తెలిపారు. అవసరమైన అవసరమైన రైతులు వచ్చి పాస్పేట్ తీసుకు వెళ్లాలని కోరారు.

వృద్ధాశ్రమంలోఅన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర -రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పీలేరు(మం) సూరకాలపేట వాస్తవ్యులు మహమ్మద్ రఫీ గారి ఆర్థిక సౌజన్యంతో బండపల్లి దగ్గర ఉండే ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు అన్నదానం చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డితెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని, ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. అనంతరం దాత మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈ రోజు మా కుటుంబ సంక్షేమం కోసం ప్రజలకు ఉపయోగ పడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని,అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ వి.హరీష్ చంద్, మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్,లయన్ వినోద్ కుమార్ నాయక్,సభ్యులు సజీర్ బాషా,హేమంత్, ప్రేమాలయం మేనేజర్ సుబ్బయ్య, దేవనాథ్ రెడ్డి దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల

అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వర్షా కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెల్త్ సూపర్వైజర్ బాలకృష్ణరాజు పేర్కొన్నారు. తంబిళ్లవారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెలుగు కార్యాలయంలోని సమావేశ హాలులో జరిగిన ఆశా కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా యాప్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. అర్హులైన దంపతుల వివరాలు, చిన్న పిల్లలకు ఇచ్చే ఐరన్ సిరప్, విటమిన్-ఎ, హెచ్‌బిఎన్‌సి, హెచ్ బివైసి హెల్త్ శానిటేషన్, పోషక ఆహారం, పిల్లలకు తల్లిపాలు ప్రాముఖ్యత మొదలగు అన్ని సేవలు ఆశా యాప్ లో నమోదు చేయాలన్నారు. సకాలంలో టీకాలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు టీకాలు వేసే మిషన్ ఇంద్ర దనుష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎన్‌సిడిసిడిలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా స్థానికులలో చైతన్యం తీసుకురావాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు రమేష్, ఆయేషా, పిహెచ్‌ఎన్, సూపర్వైజర్ సులోచన, ఏఎంఎన్ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.